సుకృతావతారము నీవు. అట్టి నీకు నాకు భగవంతుఁడు కూర్చి నాఁడే— ఎందులకో తెలియుఁగుదువా ? నన్నుఁబట్టి నిన్ను బాధించుటకుఁ గాదు. నిన్నుఁబట్టి నన్ను బాగుపఱచుట కిట్లు చేసినాఁడేమో— భగవంతునిచేత లవిజ్ఞాతములు. సర్వసాధారణముగాఁ బ్రతుకుచున్న స్త్రీపురుషులందఱు నన్యోన్యవ్యత్యయసుకృతములు గలవారై యుందురు కాని యిమిడికగ నడకిపోవు ప్రకృతులుగలవారై యుండరు. భార్యగుణము భర్తకు దిద్దుపాటుగా నుండును భర్తగుణము భార్యకు దిద్దుపాటుగా నుండును. అట్టిదిద్దుపాటు నుండినఁగాని యిద్దఱు కూడ బాగుపడనేరరు. అన్యోన్యప్రకృతులు వీరు బాగుపడుటకై భగవంతునిసంకల్పము. అన్యోన్యవ్యత్యస్తప్రకృతులకే కాని యన్యోన్యానురాగము కలుగదు. లక్ష్మి! లక్ష్మి! నిద్రించుచున్నది. తెర తగ్గినది. ఇప్పుడే పోయి వైద్యుని దెచ్చెదను. అచ్చీ! నేను వైద్యునింటికిఁ బోవుచున్నాను. నీవు మెలకువగా నుండువు కాదా ?

అచ్చి—కోడలునకే కాని నిద్ర మెలఁకువ తానూ బాబూ !

(నారాయణరావు నిష్క్రమించును.)

లక్ష్మి—(లేచి) అచ్చీ ! ఆయన యేరీ ?

అచ్చి—వైద్యునింటికి వెళ్ళినారు.

లక్ష్మి—దొక్కలు వేఁడిమి హెచ్చుగా నున్నది. కావున కుంపటి మంచముక్రిందనుండి తీసి వేయుము.

అచ్చి—(లక్ష్మి వెంపుటేయును అని యామె యభిప్రాయమై యుండఁగా వెనుకవైపు పండుకొన్న పిల్లవానివైపునకుఁ గుంపటి లాఁగి, మంచముప్రక్కను దగ్గరగా నుంచును. పిల్లవాఁడు నిద్రలో

